క్లుప్తంగా

పుస్తకాలు, పెన్నుల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేస్తున్న ఎంఈఓలు, ప్రజా ప్రతినిధులు

మామిడికుదురు: ఈదరాడ సిద్ధార్థపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్ గల్ఫ్ శ్రీఎస్ హరీష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, ప్లాంక్స్, పలకలు అందించారు. పీఎంసీ కమిటీ చైర్మన్ కుసుమ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓలు ఎస్ఎస్‌వీవీ లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, సర్పంచ్ చుట్టుగుళ్ల లక్ష్మి చేతుల మీదుగా వాటిని అందజేశారు. హెచ్ఎం శిరిగినీడి శ్రీరామ్, ఉపాధ్యాయులు షబ్బీర్ హుస్సేన్, స్థానిక పెద్దలు కుసుమ శ్రీధర్, కుసుమ పెరుమాళ్లకుమార్, బొంతు మణిరాజు, గోసంగి చినబాపూజీ పాల్గొన్నారు.

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వీర్రాజుకు ఘన స్వాగతం



వీర్రాజుకు స్వాగతం పలుకుతున్న బీజేపీ నేతలు

మామిడికుదురు: బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సోము వీర్రాజుకు ఆ పార్టీ నేతలు బుధవారం మామిడికుదురు బస్టాండ్ కూడలిలో ఘనంగా స్వాగతం పలికారు. రాజోలు నియోజకవర్గ పర్యటనకు వెళ్తూ కొద్దిసేపు మామిడికుదురు సెంటర్‌లో ఆగిన వీర్రాజుకు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ, పార్టీ నేతలు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అందరూ కష్టపడి పని చేసి బీజేపీని మరింత బలోపేతం చేయాలని వీర్రాజు పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయన వెంట కర్రి చిట్టిబాబు, మానేపల్లి అయ్యాజీ వేమా, పాలూరి సత్యానందం, పొట్లూరి రామ్మోహనరావు, నక్కా త్రిలోచనరావు, ఆర్వీ నాయుడు, చికురుమిల్లి వెంకటేశ్వరరావు, మోకా సుబ్బారావు, ఆకుల వీరబాబు, విళ్ల దొరబాబు తదితరులు ఉన్నారు.

ఆక్వా రైతులను ఆదుకోవాలి

మలికిపురం: ఆక్వా సాగు రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ దొడ్డా నాగబాబు కోరారు. ఇటీవల ఎఫ్‌సీఐ డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన నాగబాబును చింతలమోరిలో బీజేపీ, గ్రామ ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజును దొడ్డా నాగబాబు ఈ మేరకు రొయ్యల రైతులు, వ్యాపారుల కష్టాలను వివరించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి రైతులకు న్యాయం చేసేలా కృషి చేస్తానని సోము వీర్రాజు హామీ ఇచ్చారు. రైతులు వీరా త్రినాథ్, సాగిరెడ్డి బుజ్జి తదితరులు వీర్రాజుకు వినతి పత్రాలు ఇచ్చారు. ఎన్నారై గెద్దాడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వేమా, కర్రి చిట్టిబాబు, పొట్లూరి మోహన్, పాలూరి సత్యానందం, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యురాలు అల్లూరి పద్మావతి, మాలే శ్రీనివాస్ నగేష్, అడబాల సత్యనారాయణ, రాంబాబు, కాపిశెట్టి కనికేశ్వరరావు, పెదకాపు నాగబాబును సన్మానించారు.

దైవజనులకు సత్కారం

సఖినేటిపల్లి: భారత క్రైస్తవ దినోత్సవం సందర్భంగా బుధవారం అంతర్వేదిపాలెంలో మండల సహవాసం కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ దైవజనులను సత్కరించారు. బిషప్ డాక్టర్ శామ్యూల్ ఫిన్నీ దంపతులు, సఖినేటిపల్లి, మలికిపురం మండలాలకు చెందిన దైవజనులను ఆరాధన టీవీ కో ఆర్డినేటర్ డాక్టర్ పాలపర్తి శేఖర్‌బాబు సత్కరించారు. మండల సహవాసం అధ్యక్షుడు పాస్టర్ శారోన్, ప్రముఖులు నోబుల్, చిట్టిబాబు, ప్రవీణ్, రవి, సాల్మన్‌రాజు, భారతరావు పాల్గొన్నారు.

ఘనంగా అక్షరాభ్యాసం

రావులపాలెం: రావులపాడు కాలువ గట్టుపై గుడారాలలో ఉంటున్న పేద చిన్నారులతో శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సాయిరెడ్డి, విద్య దంపతులు సౌజన్యంతో వాళ్ల అత్తగారు కీర్తిశేషులు సత్తి జయలక్ష్మి జ్ఞాపకార్థంగా చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి, నూతన వస్త్రాలు, నోట్ పుస్తకాలు, పలకలు స్టేషనరీలను అందించారు.

తాటాకిల్లు దగ్ధం

ఆలమూరు: చెముడులంక (గాంధీనగరం)లో బుధవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమై రెండు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. స్థానికుల కథనం ప్రకారం స్థానిక ఏటీ రావు వీధిలో నివసిస్తున్న పేరపు నూకరాజు, మీసాల శంకరం ఇంట్లోని నడికప్పు నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో మండపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. సుమారుగా రూ.మూడు లక్షల వరకూ ఆస్తి జరిగిందని అంచనా వేశారు. గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు స్థానిక వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి బాధితులను పరామర్శించి, రూ.25 కేజీల బియ్యం, దుప్పట్లు, వంటపాత్రలను అందజేశారు. కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి దృష్టికి బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

సాధువుకు పింఛను అందేలా..



నాగేశ్వరరావుకు పింఛను అందజేస్తున్న వలంటీర్లు (ఫైల్)

ఈ ఫొటోలో పింఛను తీసుకుంటున్న కాషాయి దుస్తులు ధరించిన వ్యక్తి పేరు పోలిశెట్టి నాగేశ్వరరావు (సాధువు). ఆయన వయస్సు 78ఏళ్లు. చెయ్యేరుకు చెందిన వ్యక్తి. కొన్నేళ్ల క్రితం కొత్తపేటలో స్థిరపడ్డాడు. పింఛను కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా గత ప్రభుత్వం స్పందించలేదు. భిక్షాటన చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. స్థానిక పాతరామాలయం వీధికి చెందిన వలంటీర్లు ఆ సాధువు దీనావస్థ చూసి రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఇప్పించి, పింఛనుకు దరఖాస్తు చేయించారు. దీంతో ప్రభుత్వం 2020 ఫిబ్రవరిలో పింఛను మంజూరు చేసింది. మార్చి ఒకటిన ఉదయం వలంటీర్ వచ్చి పింఛను ఇస్తే అతని ఆనందానికి అవధుల్లేవు. ఆయన వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

ఆ సమయంలో వలంటీర్లు లేకుంటే..



కొత్తపేటలో విద్యార్థులకు బియ్యం, గుడ్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, వలంటీర్లు (ఫైల్)

ఈ ఫొటోలో కనిపిస్తోంది కొత్తపేట బోడిపాలెం ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు వలంటీర్‌తో కలిసి విద్యార్థులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నారు. కరోనా విపత్తు సమయంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. ఆ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా బియ్యం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. అయితే ఆ సమయంలో ప్రతి ఇంటికీ వెళ్లి సరుకులు ఇచ్చేందుకు ఉపాధ్యాయులు భయపడ్డారు. అప్పుడు వాటిని అందించడంలో వలంటీర్లు సాయపడ్డారు. ప్రభుత్వం ఎంతో సహృదయంతో తీసుకున్న ఈ నిర్ణయంపై విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుకొన్నారు.

సేవలకు చిరునామా వలంటీర్లు

కొత్తపేట: వలంటీర్ వ్యవస్థ సేవలకు పర్యాయ పదంగా మారింది. వలంటీర్ల సేవలను మన రాష్ట్రంలోనే కాదు దేశం మొత్తం కొనియాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించిన విషయం తెలిసిందే. వలంటీర్లు ప్రతి కుటుంబ వ్యక్తిగత వివరాలు సేకరించి, వారికి ఏయే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయో తెలియజేస్తున్నారు. అంతేకాకుండా వారితో దరఖాస్తు చేయించి పథకాల లబ్ధి పొందేలా చేస్తున్నారు. కరోనా విపత్తు వేళ వలంటీర్లు ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా సేవలందించారు. కరోనా సోకిన వారిని వారి కుటుంబ సభ్యులు కూడా తాకడానికి భయపడ్డారు. అలాంటి సమయంలో తామున్నామంటూ వలంటీర్లు కావాల్సిన నిత్యావసరాలను అందించి ఆదుకున్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందించడంతోపాటు పలు సర్టిఫికెట్లు వచ్చేలా చేశారు. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచారు.

వలంటీర్ వల్లే పథకాలు



మా వలంటీర్ పేరు కురుపూడి ధనుంజయ్. ఆయన సహాయం ఎన్నటికీ మరువలేను. ప్రభుత్వం ద్వారా అందించే ప్రతి పథకాన్ని ఎప్పటికప్పుడు మాకు తెలియజేయడంతో పాటు స్వయంగా ఇంటికొచ్చి సంబంధిత పత్రాలను తీసుకెళ్లి సాయం చేస్తారు. మా కుటుంబానికి చేయూత, వాహన మిత్ర, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు అందడంతో పాటు విలువైన ఇంటి పట్టా రావడంలోనూ వలంటీర్ సహకరించారు. వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి మాకు ఎంతో మేలు చేస్తున్న సీఎం జగన్ వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి మాకు మేలు చేశాడు.

– జుత్తుక వెంకాయమ్మ, లబ్ధిదారు, పెనికేరు

అందుబాటులో ఉంటూ..



కాపు నేస్తం పథకం ద్వారా ఏటా రూ.15 వేలు అందుకుంటున్నాను. అందుకు కారణం వలంటీర్ సుధాకర్. ఈ పథకానికి అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలన్నీ చేసి మాకు సొమ్ములు వచ్చేలా కృషి చేశాడు. ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారకముందే నా భర్తకు పింఛను తీసుకొచ్చి అందిస్తాడు. రైతు భరోసా పథకం కింద ఏటా రూ.13 వేలు మా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఎప్పుడూ అందుబాటులో ఉంటాడు. ప్రతి విషయం చెబుతూ ఇంటిలో మనిషిగా కలిసిపోయాడు.

– బిక్కవోలు సీత, మూలస్థాన అగ్రహారం

ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పింది



గ్రామ వలంటీర్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పథకాల మంజూరు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పింది. ప్రభుత్వం పథకం ప్రవేశపెట్టిన వెంటనే మాకు వర్తిస్తుందో లేదో చెబుతాడు. అవసరమైన ధ్రువపత్రాలు అతనే సమకూర్చుతాడు. అలాంటి గ్రామ వలంటీర్లపై ఆరోపణలు చేయడం బాధాకరం.

– సిద్ధరెడ్డి సీతా మహాలక్ష్మి, సంధిపూడి

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు

మలికిపురం: లక్కవరం గ్రామానికి చెందిన నేతల శాంతి కుమార్తె ఐదేళ్ల మహిమగ్రేస్ కంటి సమస్యతో బాధపడుతుంది. విషయాన్ని తెలుసుకున్న నవోదయ ఎలక్ట్రికల్, ప్లంబింగ్ యునియన్ అధ్యక్షుడు రాపాక చిన్ని స్నేహితుడు పిండి రాజు(దుబాయ్) సమకూర్చిన రూ.5 వేలు, ఎలక్ట్రికల్‌ల కాంట్రాక్టర్ పెచ్చెట్టి ఏలేశ్వరరావు, విజయ ఎలక్ట్రికల్, కుమార్ చికెన్ షాపుల వారు రూ.10 వేలను బుధవారం మహిమ గ్రేస్‌కు అందించారు. ఈ మొత్తాన్ని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు చేతుల మీదుగా చిన్నారి కుటుంబ సభ్యులకు అందించారు. కొల్లాబత్తుల అశోక్, రాపాక చిన్ని, నక్కా రామారావు, నల్లి మోహన్ కుమార్, మోకా రెడ్డి, రేకపల్లి కోటి (బంగారం) తదితరులు పాల్గొన్నారు

అర్చకులకు వరాలు

అంబాజీపేట: అర్చకులకు రిటైర్డ్‌మెంట్ లేకుండా చేయడమే కాకుండా వారికిచ్చే ఆర్థిక సాయాన్ని రూ.5 వేలు నుంచి రూ.10 వేలకు పెంచడం అభినందనీయమని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని అర్చకులకు వరాలు ఇచ్చారని అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ తరఫున ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. అంబాజీపేటలో ఆయన బుధవారం రాత్రి సాక్షితో మాట్లాడారు.

పవన్ వ్యాఖ్యలపై వలంటీర్ల నిరసన



రాజోలులో నిరసన వ్యక్తం చేస్తున్న వలంటీర్లు



లక్కవరంలో వలంటీర్ల ప్రదర్శన



పెదపట్నంలో నిరసన తెలుపుతున్న వలంటీర్లు

రాజోలు: పవన్ కల్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రాజోలు, సోంపల్లి, బి.సావరం, పాదలాడ గ్రామానికి చెందిన వలంటీర్లు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. రాజోలు పంచాయతీ నుంచి మార్కెట్ సెంటరులో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్దకు ర్యాలీ చేశారు. స్థానిక సెంటరులో మానవహారంగా ఏర్పడి ఆందోళన వ్యక్తం చేశారు. వలంటీర్లపై ఆరోపణలు మానుకోవాలని, కరోన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వలంటీర్లు గ్రామాల్లో అందించిన సేవలు పవన్‌కల్యాణ్‌కు కనిపించలేదా అని ప్రశ్నించారు. పవన్ భేషరతుగా వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మలికిపురం: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు వలంటీర్ల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇరుసుమండ, లక్కవరం, గూడపల్లి, పల్లిపాలెం సచివాలయాల పరిధిలో వలంటీర్లు బుధవారం ప్రధాన రోడ్డుపై ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. పవన్ మతి స్థిమితం లేక ఇష్టాను సారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

మామిడికుదురు: జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పెదపట్నంలో బుధవారం వలంటీర్లు ఆందోళన నిర్వహించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న తమను అగౌరపర్చేలా పవన్ మాట్లాడడం దారుణమని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేస్తున్న సేవలను గుర్తించక పోగా, తమను అవమానించడం ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న పవన్‌కల్యాణ్‌కు తగదన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు గోగు క్రాంతికుమార్, పైడి రమేష్, ఏడిద వంశీ, పితాని లోకేష్, సలాది సుబ్రహ్మణ్యం, సునీత, ఉమారత్నం పాల్గొన్నారు.

అంబాజీపేట: జనసేన పార్టీ అధ్యక్షుడు వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రేవతి ఖండించారు. బుధవారం వక్కలంకలో వలంటీర్లతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్లపై ఆరోపణలు చేసిన పవన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు.

కొనసాగుతున్న నిరసనలు

ఆలమూరు: గ్రామ వలంటీర్లపై పవన్ కల్యాణ చేసిన అనుచిత వ్యాఖ్యలపై అంతటా ఆగ్రహజ్వాలలు మిన్నంటుతున్నాయి. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా సేవ చేస్తున్న గ్రామ వలంటీర్లపై దుష్ప్రచారం చేస్తున్న పవన్ సత్వరమే క్షమాపణ చెప్పాలని మండలంలోని పినపళ్ల, పెదపళ్ల, సంధిపూడి, మడికి, మూలస్థాన అగ్రహారం తదితర గ్రామాలకు చెందిన వలంటీర్లు డిమాండు చేశారు. ఈమేరకు గ్రామాల్లో ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనలు ప్రదర్శనలు చేశారు.

ఆత్రేయపురం: వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఆత్రేయపురం మండల వలంటీర్లు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, ఎంపీడీఓ నాతి బుజ్జికి వినతిపత్రం అందజేశారు.

జగన్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

- ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు
- నాగుల్లంకలో గడప గడపకూ మన ప్రభుత్వం



నాగుల్లంకలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

పి.గన్నవరం: దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని నాగుల్లంక గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు సొసైటీ కమిటీ చైర్మన్ భీమాల సూరిబాబు, పార్టీ నాయకులు మంగం చిట్టిబాబు, కారుపల్లి శ్రీను, బొక్కా ఏడుకొండలు, చికిలే వెంకటేశ్వర రావు, చికిలే ప్రసాద్ తదితరులతో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గ్రంధి మురళి, సోమేశ్వరరావు, ముదకల ఏసురత్నం, ఉచ్చుల శ్రీనివాస్, యన్నాబత్తుల ప్రసాద్, ముదకల ఏసురత్నం, పిల్లి నర్సింహరావు, బాబ్జీ, జోగి సత్యనారాయణ, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 250వ రోజు కార్యక్రమం

నియోజకవర్గంలో గడప గడపకూ కార్యక్రమం ప్రారంభించి గురువారం నాటికి 250వ రోజుకు చేరుకుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా నాగుల్లంకలో కేక్ కట్ చేయనున్నట్టు తెలిపారు.

గ్రామాల్లో అభివృద్ధికి బాటలు

మలికిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో అభివృద్ధికి బాటలు పడుతున్నాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గొల్లపాలెం గ్రామంలో రూ.20 లక్షల గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు విద్యుదీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ మందపాటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మట్ట అనంత లక్ష్మి, మాజీ ఎంపీటీసీ గుండుమేను నారాయణ మూర్తి, నాయకులు విజయ కుమార్, శ్రీనివాస్ యాదవ్, మంగేశ్వరి, అలేఖ్య పాల్గొన్నారు.

క్రీడా రంగం అభివృద్ధికి సీఎం జగన్ కృషి

పి.గన్నవరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రీడా రంగం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ముంగండ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గత కొన్ని నెలలుగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులకు కోచ్ మోకా శ్రీనివాసరావు వరల్డ్ త్వైకాండోలో శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా ముంగండలో జరిగిన బెల్ట్ టెస్ట్, కాకినాడలో జరిగిన మినీ ఒలింపిక్ గేమ్స్, ఇంటర్ క్లబ్ త్వైకాండో చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం ఎమ్మెల్యే చిట్టిబాబు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. విశ్రాంత హెచ్ఎం కోట రామ్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కోచ్ మోకా శ్రీనివాసరావును చిట్టిబాబు దుశ్శాలువాతో సత్కరించారు. ఎంపీపీ అంబటి భూలక్ష్మి, ఎస్సై హరికోటి శాస్త్రి, పాఠశాల హెచ్ఎం జి.కనకదుర్గ, నాయకులు కుసుమ వెంకటేశ్వరరావు, అంబటి కోటేశ్వరరావు, అహ్మద్‌వలీ, కిష్టప్ప, రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీవామృతంతో విత్తన శుద్ధి

రాజోలు: ప్రకృతి వ్యవసాయ విధానంలో బీజామృతంతో విత్తన శుద్ధి ద్వారా రైతులు ఆరోగ్య కరమయిన పంటలను సాగు చేయ వచ్చునని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్ మట్ట శ్రీనివాసరావు రైతులకు సూచించారు. బుధవారం రాజోలు డివిజన్ కడలి యూనిట్ ఆరవ పాలెం గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత సార్వా సాగులో రైతులు తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. అనంతరం పొలాలలో ప్రయోగాత్మకంగా సాగు మెళకువలను వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జి.రఘుపతి, ఆనంద్, పద్మావతి పాల్గొన్నారు.

సత్యనారాయణ కుటుంబానికి ఆర్థిక సాయం



నందంపూడిలో సత్యనారాయణకు నగదు అందజేస్తున్న వికాస్, వెంకటేశ్వరరావు

అంబాజీపేట: అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు నందంపూడి గ్రామానికి చెందిన వెన్నపు సత్యనారాయణకు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు, కొండేటి ఫౌండేషన్ బుధవారం ఆర్థిక సాయం అందించారు. వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు, కొండేటి ఫౌండేషన్ నిర్వాహకులు కొండేటి వికాస్‌బాబు, కొండేటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రూ.52వేల నగదు, రెండు నెలలకు సరిపడ కిరాణా సరుకులను సత్యనారాయణకు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, పెచ్చెట్టి వీరాస్వామి, నాగాబత్తుల శశి, అప్పన శ్రీను, పితాని వీరాస్వామి, వెన్నపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఇంటి ముంగిటకు సేవలు

ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



ఆదుర్రులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు



కొత్తపేటలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అముడ చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు



గుడిమూలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాపాక

మామిడికుదురు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకే తీసుకువచ్చామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. ఆదుర్రు గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 1292 మందికి పలు రకాల సర్టిఫికెట్లను చిట్టిబాబు అందజేశారు. కరవాకలో కూడా సురక్ష కార్యక్రమం జరిగింది. 240 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కఠిరెడ్డి అంజిబాబు, సర్పంచ్‌లు బళ్ల శ్రీనివాసరావు, రేకాడి సత్యనారాయణ, ఎంపీటీసీలు గెడ్డం మహలక్ష్మమ్మ, మల్లాడి వడ్డికాసులు, జేసీఎస్ మండల కన్వీనర్ జక్కంపూడి వాసు, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే జగన్ ధ్యేయం

సఖినేటిపల్లి: ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. బుధవారం గుడిమూలలో నూతన సచివాలయం ఆయన ప్రారంభించారు. జగనన్న సురక్ష క్యాంపును ప్రారంభించారు. ఎంపీడీవో జి.భీమారావు, తహసీల్దారు వై.రామకుమారి ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజా రమణి, ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ శ్రీహరిరాజు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం

కొత్తపేట: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవాన్ని తెచ్చారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అముడ) చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు అన్నారు. కొత్తపేట సచివాలయం–1 పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ జీడీ కిషోర్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో అముడ చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం 11 రకాల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి 1365 మందికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, వైస్ ఎంపీపీ దంగేటి వెంకటనాగమణి, ఎంపీటీసీ సభ్యుడు పేపకాయల బ్రహ్మానందం, గ్రామ కార్యదర్శి వీవీ రామన్ తదితరులు పాల్గొన్నారు. అవిడి గ్రామంలో ఎంపీడీఓ ఇ.మహేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి చంటి అధ్యక్షతన జరిగిన సభలో జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి లబ్ధిదారులకు 868 ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఎంపీటీసీ సభ్యులు దూళి సూరిబాబు, నేతల వెంకటలక్ష్మి, కొత్తపేట హెచ్‌డీసీ సభ్యుడు పల్లి దిలీప్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నామాడి రాజారత్నం, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, డీటీ ఎన్ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్‌డీ ఎస్ రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: మండలంలోని గొల్లపాలెం, మట్టపర్రు గ్రామ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష గ్రామ సభలు జరిగాయి. కార్యక్రమంలో అధికారులు పాల్గొని పౌరులకు అవసరమయ్యే ధ్రువీకరణ పత్రాలు పత్రాలు అందజేశారు. ఆయా గ్రామ సభలకు సర్పంచ్‌లు మందపాటి నాగేశ్వరరావు, కడలి దుర్గాదేవి అధ్యక్షత వహించారు. గొల్లపాలెం లో 414, మట్టపర్రులో 6238 ధ్రువపత్రాలు అందించారు.

ఆలమూరు: మండలంలోని మడికి-2, జొన్నాడ-2 గ్రామ సచివాలయాల పరిధిలో తహసీల్దార్ ఐపి శెట్టి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు యు.లక్ష్మి మౌనిక, కట్టా శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు తమ్మన శ్రీనివాసు, నామాల శ్రీనివాసు సుమారు 1150 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఆర్‌డబ్ల్యూస్ జేఈ ఎం.పోసమ్మ, డిప్యూటీ తహసీల్దార్ ఎం.జానకి రాఘవ, ఈఓపీఆర్‌డీ పిఆర్ సి.రాజ్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ దర్నాల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: మండలంలోని కేతరాజుపల్లి, ముమ్మిడివరప్పాడు గ్రామల్లో ఆయా సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కేతరాజుపల్లి సర్పంచ్ అంబటి సుబ్బలక్ష్మి, ముమ్మిడివరప్పాడు ఇన్‌చార్జ్ సర్పంచ్ చదలాడ ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఎండీపీఓ రాజేంద్రప్రసాద్, తహసీల్దారు బి.మృత్యుంజయ రావు, ఏఓ మీనా, కార్యదర్శి బ్రహ్మాజీ, కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: అంకంపాలెం గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాస రాజు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గారపాటి గంగారామ్ చౌదరి, ఎంపీడీఓ నాతిబుజ్జి, తహసీల్దారు డీవీఎన్ అనిల్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

రాయితీపై కంది విత్తనాల పంపిణీ

సఖినేటిపల్లి: మోరి లింగమ్మ చెరువు వద్ద పాటివారి గ్రూపులో రైతులకు నూరు శాతం సబ్సిడీపై కంది విత్తనాలను పంపిణీ చేసినట్టు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇంజేటి శామ్యూల్ రాజు తెలిపారు. మండలానికి 92 కేజీల కంది విత్తనాలు కేటాయించినట్టు ఏవో పీపీ నరసింహారావు తెలిపారు.